దవాఖానల్లో వైద్యుల కొరతను తీర్చడానికి కృషి : డీసీహెచ్ఓ

మాట్లాడుతున్న డాక్టర్ వెంకటేశ్వర్లు

తుంగతుర్తి, సెప్టెంబర్ 12 : ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యుల కొరతను తీర్చడానికి కృషి చేస్తానని జిల్లా వైద్యవిధాన పరిషత్ అధికారి (డీసీహెచ్ఓ) డాక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రిని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో వైద్య విధాన పరిషత్ కింద కోదాడ, హుజూర్‌నగర్, నడిగూడెం, తుంగతుర్తి ఆస్పత్రులు ఉన్నాయని, ఈ ఆస్పత్రుల్లో డాక్టర్ల కొరత ఎక్కువగా ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇటీవల డాక్టర్ల నియామకం కోసం రిక్రూట్‌మెంట్ చేసిందని, త్వరలో ఈ ఆస్పత్రుల్లో డాక్టర్లను నియమించనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

చిల్లేపల్లి వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 12 :మండలంలోని చిల్లేపల్లి గ్రామ సమీపంలోని మూసీనది వద్ద గణేశ్ విగ్రహాల నిమజ్జన ఏర్పాట్లను గురువారం తాసీల్దార్ సైదులు, ఎంపీడీఓ సోమసుందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ పర్యవేక్షించారు. నేరేడుచర్ల పరిసర ప్రాంత మండలాల నుంచి మూసీనదిలో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి తరలివస్తుండడంతో వంతెన సమీపంలోని పిచ్చి మొక్కలను జేసీబీతో తొలగించారు. విద్యుత్ లైన్లు, బారికేడ్లను ఏర్పాట్లను పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం పూర్తి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలోఎస్ఐ రవీందర్ నాయక్, ట్రాన్స్ కో ఏఈ పందిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోతుల బెడదను నివారించాలని వినతి

ఎంపీటీ హరిసింగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 12: మండలంలోని దిర్శించర్ల గ్రామంలో కుక్కలు, కోతల బెడదను నివారించాలని కోరుతూ గురువారం ఎం పీటీ హరిసింగ్‌ను బీఆర్ఎస్ నియోకవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్ గ్రామస్తులు ఎంపీటీ హరిసింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ మేజర్ గ్రామ పంచాయతీ అయిన దిర్శించర్లలో కోతులు, కుక్కలు బెడదతో ప్రజలు బెంబేలెత్తుతున్నారని అన్నారు. అధికారులు స్పందించి వాటి నివారణకై చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం వినతి ప్రతం అందజేశారు. కార్యక్రమంలో కుర్రి శ్రీను, బుర్రి నర్సింహ, మాతంగి వెంకటయ్య, నక్క శంభిరెడ్డి, రాంబాబు, వినోద్, రమేశ్, మల్లయ్య, ఉష, లింగమ్మ, రామస్వామి, సతీశ్ రెడ్డి, ఇంతియాజ్, నాగార్జున ఉన్నారు

సీఎం సహాయ నిధి చెక్కు అందజేత

నేరేడుచర్ల, సెప్టెంబర్ 12 : మండలంలోని దిర్శించర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని తోకలవారిగూడెం గ్రామానికి చెందిన తోకల సైదమ్మకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 32,500 చెక్కు మంజూరైంది. సంబంధిత చెక్కును ఆమె భర్త రాజయ్యకు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కొణతం చిన్నవెంకటరెడ్డి గురువారం అందజేశారు. కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేశ్ రెడ్డి, డైరెక్టర్లు మచ్చ శ్రీనివాస్, దేవులపల్లి శంకరాచారి, మాజీ సర్పంచ్ చింతమళ్ల సైదులు, గజ్జల కోటేశ్వరరావు, నాయకులు సోమయ్య, సైదులు, నవీన్, జాన్ ఉన్నారు.

రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి : బీఆర్ఎస్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 12 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసాపై స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నర్సింహారావు గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వానకాలం ఇంకో 15 రోజుల్లో ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ఇంత వరకు రైతు భరోసా ఇవ్వలేదని తెలిపారు. ఇప్పటికైనా ఎలాంటి ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయడంతో పాటు రైతుభరోసా అందించాలని కోరారు.

'కార్మిక సంక్షేమ బోర్డు పథకాలు ప్రైవేట్ బీమా కంపెనీలకు ఇవ్వొద్దు'

మద్దిరాల, సెప్టెంబర్ 12 : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పథకాలు ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పగించవద్దంటూ, ఆ బోర్డు ద్వారా కార్మిక సంక్షేమ పథకాలు అందించాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో సంతకాల సేకరణ చేపట్టారు. ఈసందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీసభ్యుడు నాగెల్లి రాంనర్సయ్య మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డులో నాలుగు ప్రధాన పథకాలు ప్రమాద మరణం, సహజ మరణం, పాక్షిక, శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి బెనిఫిట్స్ అందజేస్తుందన్నారు. అయితే బోర్డు అధికారులు ప్రైవేట్ కంపెనీలతో కుమ్మక్కై బడా బాబులకు బోర్డులోని పథకాలను కట్టబెట్టడానికి కుట్ర పన్నారని ఆరోపించారు. మరికంటి ఉపేందర్, బర్పటి శ్రీను ఉన్నారు.

ఓటరు కార్డుల్లో అభ్యంతరాలు సవరణ

చివ్వెంల, సెప్టెంబర్ 12 : ఓటరు కార్డులో అభ్యంతరాలు సవరణకు నేడు గ్రామ పంచాయతీల్లో ప్రచురణ చేయనున్నట్లు ఎంపీడీఓ సంతోష్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా నా యొక్క క్లయింటు అయిన కందుల వినోద్, తండ్రి వెంకటేశ్వర్లు, నివాసం వెలిదండ గ్రామం, గరిడేపల్లి మండలం, సూర్యాపేట జిల్లా గారి నుండి సంజాయిషీ పొంది సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా.
నా క్లయింటు ఈ క్రింది షెడ్యూల్ ఆస్తి గిఫ్టు రిజిస్ట్రార్ దస్తావేజు నెం.4422/2024 ద్వారా కందుల వెంకటేశ్వర్లు, తండ్రి ఇన్నయ్య గారి నుండి గిఫ్టు పొంది, ఆనాటి నుండి తమ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు కలిగి యున్నారు. ఇట్టి ఒరిజినల్ దస్తావేజు నెంబరు 4422/2024 దస్తావేజుకు మూలాధారమైన ఒరిజినల్ లింకు దస్తావేజు నెబర్లు 4254/2024, 2992/2022, 487/2021, వీటిలో నుండి 487/2021 హుజూర్‌నగర్‌లో జిరాక్సు తీసుకునే సమయంలో పోయినవి. ఇట్టి ఒరిజినల్ డాక్యుమెంట్ కొరకు ఎంత వెతికినను లభించలేదు. ఇట్టి దస్తావేజును నా క్లయింటు అయిన కందుల వినోద్, తండ్రి వెంకటేశ్వర్లు గారు ఏదైనా బ్యాంకులకు గాని, ఆర్థిక సంస్థలకుగాని, వ్యక్తులకు గానీ, లీజు గాని ఏ విధమైన తాకట్టు గాని, కుదువ పెట్టడం గాని చేసియుండలేదు. ఇట్టి ఆస్తిని తనఖాయుచి నా క్లయింటు ప్రభుత్వ లేదా ప్రయివేటు బ్యాంకులో లేదా ఇతర ఫైనాన్సు కంపెనీల నుంచి లోను తీసుకోదలచినారు. ఇట్టి దస్తావేజుల ద్వారా ఎవరికైనా ఏ విధమైన హక్కులు సంక్రమించియున్న పక్షములో ఈక్రింద తెలిపిన చిరునామాకి సంబంధిత ఆదార పత్రాలతో వారి యొక్క హక్కులు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి వారం (7) రోజులలో తెలుపుకొనగలరు. దరిమిలా వచ్చిన ఆక్షేపణలు నాయొక్క క్లయింట్‌ను ఏ విధముగా కూడా బాధ్యులను చేయజాలవు. అభ్యంతరములు తెలియజేయవలసిన చిరునామా.

షెడ్యూలు ఆస్తి:
నల్లగొండ జిల్లా రిజిస్ట్రార్ గారి అజ్మాయిషికి లోనై యుడి సూర్యాపేట రెవిన్యూ జిల్లాలో యున్న శ్రీ హుజూర్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ గారి కార్యాలయపు పరిధిలో చేరియున్న గరిడేపల్లి మండలం మరియు మండల ప్రజాపరిషత్ వెలిదండ గ్రామ రెవిన్యూ మరియు వెలిదండ గ్రామ పంచాయితీ హద్దులలో ఉండి యున్న స్థిరాస్థి ఖాళీ(గ్రామ కంఠంలో కలదు. ఇంటి నెంబర్ 1-137 దాఖలా రేకుల కప్పుతో కూడిన ఇల్లు మరియు ఖాళీస్థల విక్రయ విస్తీర్ణం 152 చ.గ.లు అక్షరాల నూట యాభై రెండు గజములకు హద్దులు:
ఉత్తరం: రాయి శౌరి గారి ఇల్లు, దక్షిణం: గ్రామ పంచాయితీ బజారు, తూర్పు: కామళ్ళ బ్రహ్మయ్య గారి ఇల్లు, పడమర: రాయి శౌరి గారి ఇంటికి వెళ్లు స్వంత బజారు.

సం/- నాగుబండి కృష్ణమూర్తి, అడ్వకేట్
ఇం.నెం.3-199/1/సి, పబ్లిక్ క్లబ్ ఎదురుగా,
నయానగర్, కోదాడ-508206, సూర్యాపేట జిల్లా
సెల్ నెం.9848256389

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది
చామకూరి సత్యనారాయణ, S/o.రాములు R/o.1-20, కొత్తలాపురం (గ్రా), గుర్రంపోడు (మం), నల్లగొండ జిల్లా అను నా యొక్క ఒరిజినల్ డాక్యుమెంట్ (నెం.3812/2007) పోయినది దొరికినవారు సంప్ర||9032420191.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

గణేశ్ నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ • వివిధ శాఖల అధికారులతో సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, సెప్టెంబర్ 12 : గణేశ్ నిమజ్జనానికి జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో నిమజ్జన ఏర్పాట్లు, ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ బీఎస్ లతతో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా గణేశ్ శోభయాత్రలు , నిమజ్జన ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలన్నారు. నిమజ్జన కార్యక్రమ పర్యవేక్షణకు అధికారులకు విధులు కేటాయించామన్నారు. ఆయా శా ఖల అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారీగా 24 గంటల పాటు విధులు నిర్వహించాలన్నారు. మున్సిపల్ , పంచాయతీ సిబ్బంది నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. గజ ఈతగాళ్లకు లైఫ్ జాకెట్లు అందించి వారిని అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులపై ఉన్న గుంతలను తాత్కాలిక మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు. విగ్రహ కమిటీలు ప్రత్యేక ఐడీకార్డులు ధరించాలన్నారు. నిమజ్జనం రోజున మద్యం దుకాణాలు బంద్ చేయాలని ఆదేశించారు.

కలెక్టరేట్‌లో ప్రజాపాలన దినోత్సవం

ఈనెల 17న కలెక్టరేట్ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల అధికారులు వారి శాఖల అభివృద్ధి స్టాల్స్ ఏర్పాటుచేయాలన్నారు. పాఠశాలలు, కార్యాలయాలు, ఉదయం 8 గంటలకు కార్యక్రమం ముగించాలన్నారు. అన్ని శాఖల సిబ్బంది సకాలంలో హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు సతీశ్‌కుమార్, వేణుమనోహర్, శ్యాంసుందర్‌రెడ్డి, కిషన్, అశోక్, లక్ష్మణ్ నాయక్, పద్మ, సీతారాం, అనసూయ పాల్గొన్నారు.

నేడు గెస్ట్ లెక్చరర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 12 : హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, తెలుగు, మాథమేటిక్స్‌ను బోధించడానికి అతిథి అధ్యాపకుల పోస్టులకు బుధవారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కోదాడ కేఆర్ఆర్ కళాశాలలో ఉదయం 10 గంటలకు నిర్వహించే ఇంటర్వ్యూలకు సబ్జెక్ట్ సంబంధిత అభ్యర్థులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

ఐటీఐలో ప్రవేశానికి దరఖాస్తులు

అర్వపల్లి సెప్టెంబర్ 12 : మండల కేంద్రంలోని శ్రీవిజ్ఞాన్ ప్రైవేట్ ఐటీఐ కళాశాలలో 2024-25విద్యా సంవత్సరానికి నాలుగో విడుత ప్రవేశానికి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ హరికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 20లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

హుజూర్‌నగర్ ఏడీఏగా రవి బాధ్యతలు

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 12 : హుజూర్‌నగర్ ఏడీఏ ఆర్. రవి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సంధ్యారాణి బదిలీ కాగా కొల్లాపూర్ డివిజన్‌లో పని చేసిన రవి హుజూర్‌నగర్ ఏడీఏగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

జడ్పీ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

తిరుమలగిరి, సెప్టెంబర్ 12 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలకు నందాపురం గ్రామానికి చెందిన పూర్వ వి ద్యార్థి కోటమర్తి అనిల్ రూ. 25 వేల విలువ చేసే 5 సీసీ కెమెరాలను బహూకరించారు. కార్యక్రమంలో హెచ్ఎం దామెర శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లారీల మధ్య ఇరుక్కొని డ్రైవర్ మృతి

మేళ్లచెర్వు, సెప్టెంబర్ 12: రెండు లారీల మధ్య ఇరుక్కొని డ్రైవర్ మృతి చెందిన ఘటన మండల కేంద్రంలోని మైహోం లారీ పార్కింగ్ స్థలంలో బుధవారం అర్ధరాత్రి జరిగింది. ఎస్ఐ పరమేశ్ తెలిపిన వివరాల ప్రకారం..నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలం ఎరగండ్లపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ ఆకారపు మహేశ్(25) సిమెంట్ లోడింగ్ నిమిత్తం మైహోం సిమెంట్స్‌కు బుధవారం రాత్రి లారీతో వచ్చాడు. లోడి ంగ్ అనంతరం లారీపై పట్టాలు కప్పుకొని రాత్రి కావడంతో కొంత సేపు విశ్రాంతి తీసుకున్నాడు. మధ్య రాత్రి లారీని తీసేందుకు క్యాబిన్ ఎక్కే క్రమంలో ముందున్న మరో లారీ రివర్స్‌లో వచ్చి మహేశ్‌ను ఢీకొట్టింది. రెండు లారీల మధ్యన ఇరుక్కున్న మహేశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని హుజూర్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి తల్లి అనసూయ గురువారం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

నేరేడుచర్ల, సెప్టెంబర్ 12: ఆర్థిక ఇబ్బందులతో నేరేడుచర్ల పట్టణానికి చెందిన మల్లెబోయిన మల్లేశ్(42)గురువారం ఫ్యాన్‌కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ రవీందర్ నాయక్ తెలిపిన వివరాల ప్రకా రం.. పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో నివాసం ఉంటున్న మల్లేశ్ ఉదయం 6.30 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి భార్య రజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. మృతుడికి కుమార్తె, కుమారుడు ఉన్నారు.

గ్రామీణ వ్యవసాయ విధానాలపై అధ్యయనం

దాసారంలో పటం ద్వారా వ్యవసాయ స్థితి గతులపై అధ్యయనం చేస్తున్న విద్యార్థులు

నేరేడుచర్ల, సెప్టెంబర్ 12 : గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా మధ్యప్రదేశ్‌కు చెందిన బీఎస్సీ వ్యవసాయ కోర్సు విద్యార్థులు గురువారం గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త సీహెచ్ నరేశ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండలం దాసారం గ్రామంలో గురువారం గ్రామీణ వ్యవసాయ విధానాలపై అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తెలుసుకున్నారు. ఆయిల్ ఫామ్ సాగు, కూరగాయలు, పూల తోటలు, పంట మార్పిడి, భూసార పరీక్ష వలన కలిగే ప్రయోజనాలు గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి ప్రోగ్రాం అసిస్టెంట్ ఆకుల నరేశ్, రైతులు రామకృష్ణ, వెంకటేశ్, సాంబయ్య, నాగరాజు, వినోద్, గోపాల్, ఎల్లయ్య, సోమయ్య, విద్యార్థులు ఈశ్వర్, ఆదినాథ్, అజయ్, గుప్తా, మహేశ్ ఉన్నారు

'సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి'

పంటలను పరిశీలిస్తున్న కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు

నూతనకల్, సెప్టెంబర్ 12 : రైతుల నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకొని క్రమం తప్పకుండా పంటలను పరిశీలిస్తూ సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలని కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని డ్రమ్ సీడర్ పద్ధతిలో నాటిన వరి, పత్తి, మిరప పంటలను పరిశీలించి రైతులకు తగిన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే గడ్డిపల్లి శాస్త్రవేత్తలు నరేశ్, కిరణ్,ఆదర్శ్, సంతోష్, రైతులు రాజ్ బహదూర్‌రెడ్డి, చంద్రశేఖర్, సత్యనారాయణరెడ్డి, ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి : మున్సిపల్ చైర్మన్ ప్రకాశ్

6వ వార్డులో మొక్కలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్

నేరేడుచర్ల, సెప్టెంబర్ 12 : మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా గురువారం మున్సిపాలిటీలోని 8, 11 వార్డులో కౌన్సిలర్ కొదమగుండ్ల సరితతో కలిసి ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ అన్ని వార్డుల్లో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, నజీర్, శివలక్ష్మి, సైదులు, జానీ, శ్రీను, నగేశ్, రాంబాబు ఉన్నారు.

ముత్యాలమ్మ జాతర పనులకు శ్రీకారం

సల్లకుండ ఎత్తి ముత్యాలమ్మ జాతర పనులు ప్రారంభం

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 12 : హుజూర్‌నగర్ పట్టణంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ముత్యాలమ్మ జాతర పనులను గురువారం సల్లకుండ ఎత్తి శ్రీకారం చుట్టారు. స్థానిక రామాలయం వద్ద ఉన్న బొడ్రాయి వద్ద జాతర కమిటీ నిర్వహకులు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 13, 14 తేదీల్లో పట్టణంలోని ప్రతి ఇంటికి వెళ్లి అమ్మవార్లకు బోనాలు, కానుకలు స్వీకరిస్తారు. అనంతరం ఈనెల 15న(ఆదివారం) పెద్ద ముత్యాలమ్మ తల్లికి, 16న చిన్న ముత్యాలమ్మకు, 19న గురువారం కనకదుర్గమ్మ అమ్మవారి ఉత్సవాలను నిర్వహించనున్నారు.

చెరువులో పడి యువకుడి మృతి

సందీప్ (ఫైల్)

చివ్వెంల,సెప్టెంబర్ 12 : మండలంలోని జి తిర్మలగిరిలో గురువారం చెర్వులో పడి యువకుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన రాచకొండ సందీప్ (24) రోజువారి కూలీ. తల్లిదండ్రులు గతంలో మృతి చెందడంతో నానమ్మ వద్దనే ఉంటున్నాడు. క్రమంలో బుధవారం రాత్రి స్వగ్రామంలో నిర్వహించిన వినాయకుడి వద్ద అన్నదానంలో పాల్గొని ఇంటికి వచ్చాడు. అనంతరం మళ్లీ బయటకు వెళ్లి ఇంటికి చేరుకోలేదని మృతుడి నానమ్మ లక్ష్మ మ్మ చెప్పినట్లు తెలిపారు. గ్రామ శివారులో శవమై కనిపి ంచడంతో అటుగా వెళ్లిన గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి బాబాయి రాచకొండ వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కాగా సందీప్‌కు గాయాలైన ఆనవాళ్లు ఉన్నాయని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని సూర్యాపేట జనరల్ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వెంకన్న తెలిపారు.

'13 నుంచి 17వరకు విద్రోహ దినంగా జరుపాలి'

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 12 : ఈ నెల 13 నుంచి 17వరకు విద్రోహ దినంగా జిల్లా వ్యాప్తంగా జరపాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా కార్యదర్శి ఎం.డేవిడ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చంద్రపుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాంలు, జాగీర్‌దారులు, దేశ్‌ముఖ్‌ల ద్వారా నిరంకుశ పాలన సాగిస్తున్న సమయంలో కమ్యూనిస్టుల నాయకత్వంలో ప్రజా పోరాటాలు పెల్లుబికాయన్నారు. జిల్లా వ్యాప్తంగా వాడవాడలా సెప్టెంబర్ 17న విధ్వంసం సభలను జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, పోలెబోయిన కిరణ్, వి.నరసింహారావు, పెద్దింటి అశోక్‌రెడ్డి, బండి రవి, సామ నర్సిరెడ్డి, బాణాల వినోద్‌రెడ్డి, మండడి శ్రీధర్, వీరబోయిన లింగయ్య, రామనర్సయ్య పాల్గొన్నారు.

28న లోక్ అదాలత్ నిర్వహించాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి

సూర్యాపేటలీగల్, సెప్టెంబర్ 12 : సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ నెల 28న సూర్యాపేట జిల్లాలోని అన్ని కోర్టుల్లో లోక్ అదాలత్‌లు నిర్వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలో గురువారం న్యాయవాదులు, పోలీస్‌శాఖ, బీమా సంస్థ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కక్షిదారులు రాజీకి అనకూలమైన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. శ్రీవాణి, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కె.సురేశ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జె.ప్రశాంతి, సూర్యాపేట బార్ అసోసియేషన్ కార్యదర్శి డి.మల్లయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.రాంరెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.హేమలత, తుంగతుర్తి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్.శ్రీలత, న్యాయవాదులు శ్రీనివాసరావు, జె.శశిధర్, సూర్యాపేట డీఎస్పీ రవి, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, డీపీసీబీ మట్టయ్య, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ వ్యాఖ్యలపై నిరసన

- బీజేపీ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 12 : అమెరికా పర్యటనలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ దేశాన్ని అవమానిస్తూ వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యారెడ్డి మాట్లాడుతూ ఎంపీ రాహుల్ గాంధీ దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపి దేశాన్ని విచ్చిన్నం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజల ఎదుగుదలను చూసి ఓర్వలేక మతాలు, కులాల మధ్య చిచ్చు పెట్టి పబ్బం గడుపుకొవాలని చూస్తున్నాడన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కర్నాటి కిషన్, సలిగంటి వీరేందర్, చలమల్ల నర్సింహ, ఎండీఅబీద్, పల్స మల్సూర్, విజయ్, సలిగంటి శ్రీను, పరిపూర్ణచారి, గోగుల రమేశ్, కందుల రమేశ్, ధర్మపురి శ్రీను, వీరబాబు, గవాన్‌పాషా, సలీ ఉన్నారు.

రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కుల పంపిణీ

చెక్కులను అందజేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ నరేందర్

హుజూర్‌నగర్, సెప్టెంబర్ 12 : హుజూర్‌నగర్ పీఏసీఎస్ ఆధ్వర్యంలో ముగ్గురు రైతులకు మంజూరైన రూ.18 లక్షలు దీర్ఘకాలిక రుణాల చెక్కులను పీఏసీఎస్ చైర్మన్ జక్కుల నరేందర్ గురువారం లబ్ధిదారులకు అందజేశారు. జడపెద్ద ముత్తయ్య డెయిరీ ఫామ్‌కు రూ. 5 లక్షలు, జడ వీరమ్మ డెయిరీ ఫామ్‌కి రూ. 5 లక్షలు, జడ చిన్న ముత్తయ్య గొర్రెల ఫామ్‌కు రూ. 8 లక్ష లు మంజూరు కాగా చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రుణమాఫీ పొందిన రైతులు తిరిగి దీర్ఘ, స్వల్పకాలిక రుణాలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కంచర్ల మధుసూదన్ రెడ్డి, దేవారం మల్లీశ్వరి, జక్కుల మల్లమ్మ, కటారు శ్రీనివాస్, గోసుల శ్రీను, దుర్గి బ్రహ్మం, మీసాల శ్యాంసుందర్, కందుల పద్మ, రాయల వెంకటేశ్వర్లు, సెక్రటరీ నరేందర్ రెడ్డి ఉన్నారు.

'వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావాలి'

సేకరించిన బియ్యం, నిత్యావసరాలను వరద బాధితులకు పంపిస్తున్న మహిళలు, లక్ష్మణ్ నాయుడు

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 12 : ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని 20వ వార్డు మహిళా అధ్యక్షురాలు డాకా విజయలక్ష్మి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు సోమగాని లక్ష్మణ్‌నాయుడు అన్నారు. జిల్లా కేంద్రంలోని 20, 32వ వార్డు మహిళలతో కలిసి గురువారం వరద బాధితుల కోసం బియ్యం, బట్టలు, నిత్యావసరాలు సేకరించి ఖమ్మం వరద బాధితులకు పంపించారు. కార్యక్రమంలో రాచూరి అన్నపూర్ణ, మాచర్ల అన్నపూర్ణ, గుండా నర్మద, పొదిళ్ళ ఉమా, మల్లెల ధనలక్ష్మి, కైరంకొండ లక్ష్మి, రచ్చ ధనలక్ష్మి, తోట శ్రీదేవి, ఇందిర, సరిత పాల్గొన్నారు.

నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి: ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

మునగాల : సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ ప్రవీణ్‌కుమార్

మునగాల, సెప్టెంబర్ 12 : గణేశ్ నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ అన్నారు. స్థానిక రైతువేదికలో గురువారం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో మండపాల వద్ద సమస్యలు తలెత్తిన తమ దృష్టి కి తీసుకుని రావాలని సూచించారు. సమావేశంలో తాసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ దీన్‌దయాళ్, సభ్యులు పాల్గొన్నారు.

డీజేలకుఅనుమతి లేదు: ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి

మోతె : గణేశ్ నిమజ్జనానికి డీజేలు అనుమతి లేదని మోతె ఎస్ఐ యాదవేందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో స్వస్తిక్ ఫంక్షన్ హాల్‌లో వినాయక్ చవితి కమిటీలకు ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. గణేశ్ కమిటీ వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కమిటీ సభ్యు లు పాల్గొన్నారు.

నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు: ఏఎస్ఐ

తుంగతుర్తి :వినాయక చవితి వేడుకల్లో నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఏఎస్ఐ ధరావత్ భగవాన్ నాయక్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన శాంతి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇతరులకు ఇబ్బందులు ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. సమావేశంలో హెడ్‌కానిస్టేబుల్ సుధాకర్, ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరికి నివాళి

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 12 : సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. సీతారాం మరణం ప్రజాతంత్ర్య ఉద్యమానికి తీరని లోటన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, దండ వెంకటరెడ్డి, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం ఉన్నారు.

మహిళలపై అక్రమ కేసును ఎత్తి వేయాలి : ఎమ్మార్పీఎస్

బొడ్రాయిబజార్, సెప్టెంబర్ 12 : ఓ మహిళకు న్యాయం చేసేందుకు వెళ్లిన మహిళలపై అక్రమంగా పెట్టిన కేసును ఎత్తి వేయాలని ఎమ్మార్పీఎస్ మహిళా విభాగం నాయకురాలు పిడమర్తి నాగేశ్వరి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లా కేంద్రానికి చెందిన కల్పనను చింతపల్లి జయమ్మ కుమారుడు కిరణ్‌కుమార్‌ను 2016లో ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని తెలిపారు. కరోనా తరువాత కిరణ్ మరో యువతిని వివాహం చేసుకొని కల్పనకు అన్యాయం చేస్తున్నాడని తల్లి యాదమ్మ అభ్యర్థన 2023 ఫిబ్రవరిలో జయమ్మతో మాట్లాడేందుకు వెళ్లామన్నారు. అక్కడ జయమ్మ తమతో మాట్లాడకుండా తలుపులు వేయడంతో తిరిగి వచ్చామన్నారు. ప్రస్తుతం తమపై కేసు నమోదైయిందని కోర్టుకు హాజరు కావాలని కానిస్టేబుల్ ఫోన్ చేశాడన్నారు. పోలీసులు తమపై అక్రమ కేసును బనాయించారని పేర్కొన్నారు. సమావేశంలో మహిళలు గంధం మరియమ్మ, జాటోతు ప్రమీల, జ్యోతి ఉన్నారు.